


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం, ఫిబ్రవరి 7, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# 'రేవంతుద్దీన్' అన్న పిలుపు నాకు గర్వమే

కేసీఆర్‌కు జైలుకాకుండా అడ్డుగా ఉన్నది ఎవరు?

కిషన్‌రెడ్డి వ్యవహారంపై తీవ్ర వ్యాఖ్యలు

అన్ని కులాలుమతాలను కలుపుకొని ముందుకెళ్తా

నిజామాబాద్ బహిరంగ సభలో సీఎం స్పష్టీకరణ




నిజామాబాద్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు తనను ముస్లిం పేరుతో 'రేవంతుద్దీన్' అని పిలిచిన విషయాన్ని సంతోషంగా స్వీకరిస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పేరు మార్చి పిలిచినా తన ఆలోచనలు, అభివృద్ధి దృష్టి మారవని స్పష్టం చేశారు. అయితే అదే వేదికపై కూర్చున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాత్రం కల్వకుంట్ల కిషన్‌రావుగా మారి కేసీఆర్‌ను జైలుకు వెళ్లకుండా కాపాడుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేశాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌కు కేటీఆర్ అనే కుమారుడు ఉన్నాడని, అయితే కిషన్‌రెడ్డి మాత్రం దత్తపుత్రుడిగా మారి కేసీఆర్, హరీశ్‌రావులను రక్షిస్తున్నారని సీఎం ఆరోపించారు. గతంలో ప్రధానమంత్రి మోదీ రాష్ట్రానికి

(మిగతా 2వ పేజీలో)



## స్కామ్‌లే పాలన.. స్కీమ్‌లు మాయ

రెండేళ్లలో ఒక్క హామీ అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం

ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేశారు

బాండ్‌పేపర్ చూపిస్తూ ఆది శ్రీనివాస్‌పై కేటీఆర్ విమర్శలు

దేవుడి పేరు, కులం పేరుతో ఓట్లు అడుక్కోవడమే బీజేపీ రాజకీయం

కారుకు ఓటుతో కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయాలన్న కేటీఆర్

సిరిసిల్ల: రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కొత్త సంక్షేమ పథకాలు ఒక్కటైనా అమలుకాలేదని, స్కామ్‌లు, అవినీతి ఆరోపణలే రాష్ట్రాన్ని వెంటాడుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. శుక్రవారం సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచార సభల్లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలతో ప్రజల విశ్వాసాన్ని దుర్వినియోగం చేసిందని కేటీఆర్ అన్నారు. ఎన్నికల సమయంలో

(మిగతా 2వ పేజీలో)



## 3 వారాలే గడువు..

ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీం హెచ్చరిక

స్పీకర్ నిర్ణయానికి స్పష్టమైన డెడ్‌లైన్

ఆలస్యం కొనసాగితే నేరుగా జోక్యం

ఎన్నికల పేరుతో కాలయాపనపై అసహనం

తదుపరి విచారణ 3 వారాలకు వాయిదా

న్యూఢిల్లీ: తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత అంశంపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టమైన గడువు విధించింది. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో జరుగుతున్న జాప్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, మూడు వారాల్లోగా తుది నిర్ణయం ప్రకటించాలని అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించింది. ఆ గడువులో నిర్ణయం వెలువడకపోతే, తామే స్వయంగా జోక్యం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకుంటామని ధర్మాసనం స్పష్టం చేసింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీద్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం ఈ వ్యవహారంపై విచారణ చేపట్టింది. గతంలోనూ స్పీకర్‌కు సమయం ఇచ్చినప్పటికీ నిర్ణయం రాకపోవడంపై కోర్టు తీవ్రంగా స్పందించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో అనర్హత అంశాలు అనిశ్చితిలో ఉండకూడదని వ్యాఖ్యానించింది. తెలంగాణ ప్రభుత్వం, అసెంబ్లీ స్పీకర్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. అనర్హత పిటిషన్లపై విచారణ ఇప్పటికే ప్రారంభమైందని, పెండింగ్‌లో ఉన్న పిటిషన్లలో ఒకదానిపై నిర్ణయం కూడా తీసుకున్నామని కోర్టుకు తెలిపారు. మిగిలిన పిటిషన్లు విచారణ దశలో ఉన్నాయని, రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుండటంతో కొంత సమయం అవసరమైందని పేర్కొన్నారు. మార్చి మధ్య నాటికి లేదా అంతకంటే ముందే ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉందని ఆయన వివరించారు. అయితే పిటిషనర్ల తరఫున, బీఆర్ఎస్ నేతలు పాడి కౌశిక్‌రెడ్డి, కేటీఆర్‌ల తరఫున వాదించిన సీనియర్ న్యాయవాది మోహిత్‌రావ్ ఈ వాదనలను తీవ్రంగా ఖండించారు. గత 16 నెలలుగా స్పీకర్ కార్యాలయం ఈ అంశాన్ని కావాలని

(మిగతా 2వ పేజీలో)




## ఇస్లామాబాద్ శివార్లలో ఆత్మాహుతి దాడి

మసీదు వద్ద భారీ పేలుడు

కనీసం 50 మంది మృతి, 169 మందికి పైగా గాయాలు

మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం

విదేశీ ఉగ్రవాది పాత్రపై అనుమానాలు



## కాంగ్రెస్-బీఆర్ఎస్‌లది విడదీయరాని బంధం

'ఓటుకు కోట్లు' నుంచి కాళేశ్వరం వరకూ అదేతీరు

అప్పట్లో రేవంత్‌ను కాపాడిన కేసీఆర్.. ఇప్పుడు కేసీఆర్‌కు రేవంత్ రక్షణ

కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణకు డిమాండ్

బీజేపీ మున్సిపల్ మేనిఫెస్టో ఆవిష్కరణ

హైదరాబాద్: కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఉన్నది సాధారణ రాజకీయ సంబంధం కాదని, ఫెవికాల్, ఫెవిక్విక్‌లా విడదీయలేని బంధమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు వ్యాఖ్యానించారు. ఈ బంధం గతంలోనూ, ప్రస్తుతం కూడా స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఒకప్పుడు 'ఓటుకు కోట్లు' కేసులో రేవంత్‌రెడ్డిని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కాపాడారని, అదే తరహాలో ఇప్పుడు కాళేశ్వరం అవినీతి వ్యవహారంలో కేసీఆర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి రక్షిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బరాజ్‌లు కూలిన ఘటన తర్వాత మొత్తం అవినీతి అంశాన్ని పక్కనపెట్టి, కేవలం ఆ నిర్మాణాలపైనే జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని రాంచందర్‌రావు ఆరోపించారు. ప్రాజెక్టు మొత్తం వ్యవహారంపై సీబీఐతో సమగ్ర విచారణ జరపాలని బీజేపీ మొదటి నుంచే డిమాండ్ చేస్తోందని స్పష్టం చేశారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల సహ ఇన్‌చార్జిలు

(మిగతా 2వ పేజీలో)

## యువ జట్టు అద్భుతం.. ఆరోసారి ప్రపంచకప్ గెలిచిన టీమిండియాకు



అండర్-19 ప్రపంచకప్‌లో ఆరోసారి ఛాంపియన్‌గా నిలిచిన భారత్

ఫైనల్లో ఇంగ్లండ్‌పై 100 పరుగుల తేడాతో ఘనవిజయం

175 పరుగులతో విధ్వంసం సృష్టించిన యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ

యువ జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ, సచిన్ టెండూల్కర్

ఈ విజయం యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుందన్న ప్రధాని



## పెద్ద నాయకులు పార్టీని గాలికి వదిలేసినట్లుగా ఉంది: బీఆర్ఎస్ నేతలపై కవిత సంచలన వ్యాఖ్యలు

బీఆర్ఎస్ పార్టీకి బీసీలు ఓటు వేయాలో వద్దో నిర్ణయించుకోవాలని వ్యాఖ్య

మున్సిపల్ ఎన్నికల్లో కృష్ణార్జునులు ఎందుకు ప్రచారం చేయడం లేదని ప్రశ్న

వాళ్లు రాష్ట్రస్థాయి నేతలు కాదా అని నిలదీత



## ఆ విషయంలో రేవంత్ సర్కార్ మాట తప్పింది: హరీష్‌రావు

# స్ఫూర్తి డిగ్రీ మహిళా కళాశాలలో ఘనంగా తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు

**విద్యార్థుల సృజనాత్మకతను, వ్యాపార నైపుణ్యాలను పెంపొందించే అద్భుతమైన వేదిక - స్ఫూర్తి కళాశాల ఛైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్**

**సాంప్రదాయ వంటకాలు ఆర్గానిక్ ఆహార ప్రదర్శనలతోపాటు తమ స్వహస్తాలతో తయారుచేసిన విద్యార్థుల వంటకాలు.!**





రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి : రామంతపూర్ లోని స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ వేడుకలను ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఫుడ్ ఫెస్టివల్ వేడుకల్లో ముఖ్య అతిథిగా స్ఫూర్తి విద్యా సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ హాజరయ్యారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో నిర్వహించే ఫుడ్ ఫెస్టివల్స్ విద్యార్థుల సృజనాత్మకతను, వ్యాపార నైపుణ్యాలను పెంపొందించే అద్భుతమైన వేదిక అని అన్నారు, సాంప్రదాయ వంటకాలు ఆర్గానిక్ ఆహార ప్రదర్శనలతో పాటు విద్యార్థులు తమ స్వహస్తాలతో తయారుచేసిన రకరకాల వంటకాలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. ఇది ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడమే కాకుండా, క్యాంపస్ లో సందడి వాతావరణాన్ని, వినోదాన్ని అందించిందని అన్నారు. విద్యార్థులు చేసిన వంటలను రాపర్తి సురేష్ కుమార్ గౌడ్ రుచి చూసి విద్యార్థులను అభినందించారు.విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు 25 స్టాళ్ళు ఏర్పాటు చేసి వివిధ వంటకాలను అందుబాటులో ఉంచారు. ఉత్తమ వంటలు చేసిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి, మానస, కృష్ణవేణి, అబ్బాస్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# మేరా బెహెన్ తేరా జీత్ కేలియే హమ్ సబ్ మెహెనత్ కరేంగే... హమ్ ఆప్కో జీత్ జరూర్ దిలా ఇంగే!

**ఆప్ కామ్ కర్నే వాలో ..**
**హమ్ సబ్ లోగోకొ ఓటు దాల్నా పడతా..!**

**28వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గుమ్మల సరిత మల్లేశంకు మైనార్టీల సంపూర్ణ మద్దతు.!**







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 28వ వార్డు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గుమ్మల సరిత మల్లేశం ఎన్నికల ప్రచారంలో మైనార్టీలు వారికి సంపూర్ణ మద్దతును ప్రకటించారు మైనార్టీ నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలోనే మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశారని మైనార్టీల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేశారని తెలిపారు కెసిఆర్ మైనారిటీ విద్యార్థులకు ముఖ్యంగా బాలికలకు నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ విద్యను అందించారని. వందలాది మైనార్టీ గురుకులాలు, పాఠశాలలు మరియు కళాశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు మైనార్టీలకు షాదీ ముబారక్ పథకం: మైనార్టీ కుటుంబాలలోని ఆడపిల్లల వివాహానికి ఆర్థిక సహాయం అందించేందుకు షాదీ ముబారక్ పథకం కింద 1,00,116 అందించారని తెలిపారు ఓవర్సీస్ స్టడీ స్కీమ్ (విదేశీ విద్య): మైనార్టీల ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే మైనార్టీ విద్యార్థులకు ఆర్థిక భారం తగ్గించడానికి, ముస్లిం మైనారిటీ విదేశీ విద్యానిధి కింద 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని తెలిపారు రంజాన్ కానుక: పండుగల సమయంలో మైనార్టీ పేదలకు ప్రభుత్వం ఉచితంగా దుస్తువులు మరియు రంజాన్ తోఫా, హోల్ సేల్ రేషన్ పంపిణీ చేసిందని తెలిపారు . మసీదులలో సేవలందించే ఇమామ్ లకు నెలవారి గౌరవ వేతనం మంజూరు చేసింది కెసిఆర్ ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రుణాలు మైనారిటీ యువత స్వయం ఉపాధి పొందేందుకు సబ్సిడీతో కూడిన ఆర్థిక రుణాలను అందించారని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం మైనారిటీ సంక్షేమానికి బడ్జెట్లో భారీగా నిధులు పెంచి నిధుల వినియోగాన్ని కూడా పెంచారని తెలిపారు మైనార్టీలకు రక్షణ, విద్య మరియు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారిని భాగస్వామ్య మైనార్టీలుగా మార్చడమే లక్ష్యంగా పనిచేశారని తెలిపారు. మైనారిటీలందరూ కారు గుర్తుకే ఓటు వేస్తామని తెలిపారు

## 3 వారాలే గడువు..

ఆలస్యం చేస్తోందని ఆరోపించారు. గతంలో నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకుంటామని కోర్టుకు హామీ ఇచ్చి, ఇప్పటివరకు ఒక్కసారి మాత్రమే విచారణ జరిపారని గుర్తుచేశారు. ఒక ఎమ్మెల్యే బీఆర్ఎస్ నుంచి ఎన్నికై, అనంతరం కాంగ్రెస్ టికెట్‌పై లోక్‌సభకు పోటీ చేసి ఓడిపోయినా, ఇప్పటికీ ఎమ్మెల్యేగానే కొనసాగుతున్నారని ఉదాహరణగా ప్రస్తావించారు. ఇంత స్పష్టమైన పరిస్థితి ఉన్నప్పటికీ నిర్ణయం తీసుకోకపోవడం కాలయాపనకు నిదర్శనమని వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం ధర్మాసనం తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఈ సందర్భంగా న్యాయవాద వృత్తిలో నైతిక విలువలపై జస్టిస్ సంజయ్ కరోల్ కీలక వ్యాఖ్యలు చేశారు. కోర్టు విచారణలను రికార్డు చేసి సోషల్ మీడియాలో ‘రీల్స్’గా ప్రచారం చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. న్యాయస్థానాలను వ్యక్తిగత ప్రచారానికి వాడుకోవద్దని, ఇది ఒక కొత్త పరిశ్రమలా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యతాయుతంగా వ్యవహరించాలని న్యాయవాదులకు హితవు పలికారు.

## కాంగ్రెస్-బీఆర్ఎస్‌లది విడదీయరాని బంధం

అశోక్ పర్మాణి, రేఖాశర్మ, మాజీ ఎంపీ పి.రాములు, పార్టీ నేతలు డా.ఎన్.గౌతమ్‌రావు, ఎన్వీ సుభాష్‌లతో కలిసి ‘వికసిత్ తెలంగాణ బీజేపీ సంకల్ప పత్రం’ పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రాంచందర్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ ఎన్నికల ప్రచార గీతాన్ని కూడా విడుదల చేశారు. ఈ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ స్థానాల్లో విజయం సాధిస్తుందనే పూర్తి విశ్వాసం ఉందని ఆయన చెప్పారు. బీజేపీ గెలుపు ఖాయమని గ్రహించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు అసహనంతో వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణకు కేంద్రం నుంచి ఏమీ రావడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించడం అబద్ధమని అన్నారు. జిల్లాల వారీగా కేంద్రం నుంచి వచ్చిన నిధుల పూర్తి వివరాలు తమ వద్ద ఉన్నాయని, అదే సమయంలో రాష్ట్ర బడ్జెట్‌లో ఏ జిల్లాకు ఎంత కేటాయించారో సీఎం చెప్పగలరా? అని ప్రశ్నించారు. ప్రాజెక్టులు, కాంట్రాక్టుల పేరుతో కమీషన్లు తీసుకుంటూ రాష్ట్రంలో కమీషన్ పాలన సాగుతోందని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తలపై పోలీసులు తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు పాల్పడితే పార్టీ చూస్తూ ఊరుకోదని రాంచందర్‌రావు హెచ్చరించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉందన్న విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని అన్నారు. అవసరమైతే జాతీయ మానవహక్కుల కమిషన్ వరకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఎన్నికల ప్రచారానికి రావడాన్ని అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని, మంచిర్యాలలో బీజేపీ కార్యకర్తలపై ఒత్తిళ్లు పెంచుతున్నారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను బెదిరించి, దాడులు చేసి ఉపసంహరణకు బలవంతం చేస్తున్న ఘటనలను తీవ్రంగా పరిగణిస్తున్నామని చెప్పారు. కర్ణాటక తరహాలో హేట్‌స్పీచ్ చట్టాన్ని బీజేపీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని తెలంగాణలో అమలు చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అలాంటి చట్టం తీసుకొస్తే, ముందుగా మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టిన ఆరోపణలపై సీఎం రేవంత్‌రెడ్డిపైనే కేసులు పెట్టాల్సి వస్తుందని రాంచందర్‌రావు వ్యాఖ్యానించారు.

## ఆ విషయంలో రేవంత్ సర్కార్ మాట తప్పింది: హరీష్‌రావు

సంగారెడ్డి: పరిహారం విషయంలో రేవంత్ సర్కార్ మాట తప్పిందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన సిగాచి పరిశ్రమ బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిగాచి ప్రమాదంలో 54 మంది చనిపోతే ఎవరూ పట్టించుకోలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ దివాళా కోరు ప్రభుత్వం నడుస్తుందంటూ దుయ్యబట్టారు. “ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదు. పింఛన్లు సక్రమంగా ఇవ్వడం లేదు. కేసీఆర్ హయాంలో తాగునీరు, విద్యుత్‌కు కొరతే లేదు. రేవంత్ రెడ్డి హయాంలో కరెంట్ కష్టాలు, నీటి యుద్ధాలు తప్పటం లేదు. కేసీఆర్ కంటే మంచిగా పనిచేసి పేరుతెచ్చుకుంటే.. రేవంత్ రెడ్డిని మెచ్చుకుంటాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్లు నరకమే. కరోనా వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చినా ప్రజలను కాపాడుకున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఉన్న సంక్షేమ పథకాలు బంద్ పెట్టడం తప్ప చేసిందేమిలేదు.” అని హరీష్‌రావు మండిపడ్డారు. “సిగాచి పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంలో చనిపోయిన 54 మంది కార్మికులకు ఇప్పటి వరకు నష్టపరిహారం ఇవ్వలేదు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు ఇస్తానన్న రేవంత్.. కార్మికులను మోసం చేశాడు. ప్రజలకు ద్రోహం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, బీజేపీలను నమ్మొద్దు” అంటూ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## పెద్ద నాయకులు పార్టీని గాలికి వదిలేసినట్లుగా ఉంది: బీఆర్ఎస్ నేతలపై కవిత సంచలన వ్యాఖ్యలు

పెద్ద నాయకులు బీఆర్ఎస్ పార్టీని గాలికి వదిలేసినట్లుగా ఉందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్‌పై, ఆ పార్టీ ముఖ్య నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బీసీల అంశంలో బీఆర్ఎస్ పార్టీ ఏనాడూ చిత్తశుద్ధితో వ్యవహరించలేదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలో వద్దో బీసీలే ఆలోచించుకోవాలని వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ప్రముఖంగా కనిపించడం లేదని అన్నారు.

# ఇస్లామాబాద్ శివార్లలో ఆత్మాహుతి దాడి

**మసీదు వద్ద భారీ పేలుడు**

**కనీసం 50 మంది మృతి, 169 మందికి పైగా గాయాలు**

**మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం**

**విదేశీ ఉగ్రవాది పాత్రపై అనుమానాలు**



ఇస్లామాబాద్: అస్థిరతతో కుదేలవుతున్న పాకిస్తాన్‌లో మరోసారి రక్తపాతం చోటుచేసుకుంది. షియా వర్గీయులే లక్ష్యంగా నిర్వహించిన ఆత్మాహుతి దాడిలో కనీసం 50 మంది ప్రాణాలు కోల్పోయారు. 169 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. రాజధాని ఇస్లామాబాద్ శివార్లలోని ఒక షియా మసీదులో శుక్రవారం మధ్యాహ్నం ప్రార్థనల సమయంలో అత్యంత శక్తివంతమైన పేలుడు సంభవించింది. ఈ ఘటనతో మసీదు పరిసర ప్రాంతం యుద్ధభూమిని తలపించింది. పేలుడు తీవ్రతకు అనేక మంది చేతులు, కాళ్లు తెగిపోవడంతో రక్తస్రావంతో అక్కడికక్కడే కుప్పకూలారు. తీవ్రంగా గాయపడినవారి కేకలు, మృతుల బంధువుల రోదనలతో ఘటనా స్థలం హృదయ విదారకంగా మారింది. తమ కుటుంబ సభ్యులు సురక్షితంగా ఉన్నారా? అని పలువురు ఆత్రుతగా గాలిస్తూ కనిపించారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పోలీసులు, సహాయక బృందాలు వెంటనే రంగంలోకి దిగాయి. “గాయపడిన వారిని పెద్ద సంఖ్యలో ఆస్పత్రులకు తరలించాం. వారి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది” అని ఒక పోలీసు అధికారి రాయిటర్స్‌కు తెలిపారు. ఇప్పటికే మృతుల సంఖ్య 70 దాటినట్టు స్థానిక మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. మృతుల్లో ఇస్లామాబాద్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు సంబంధించిన ఇద్దరు బంధువులు కూడా ఉన్నట్టు అధికారులు ధృవీకరించారు. దాడికి పాల్పడిన ఆత్మాహుతి బాంబర్ విదేశీయుడై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అతడు ఫిత్నా అల్ ఖ్వరాజీ అలియాస్ తెహ్రీక్ఇతాలిబాన్ పాకిస్తాన్ (టీటీపీ)కు చెందినవాడని ప్రాథమిక సమాచారం. అయితే ఈ ఘటనతో తమకు ఎలాంటి సంబంధం లేదని టీటీపీ ఒక ప్రకటనలో పేర్కొంది. తమ లక్ష్యం ఎప్పుడూ పాక్ సైన్యమేనని స్పష్టం చేసింది. అయినప్పటికీ, ఈ దాడి వెనుక ఉన్న శక్తులపై దర్యాప్తు కొనసాగుతోందని భద్రతా వర్గాలు తెలిపాయి. ఈ ఘోర ఘటనను పాకిస్తాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ, ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్రంగా ఖండించారు. “అమాయకులను లక్ష్యంగా చేసుకున్న ఈ దాడి పిరికిపంద చర్య. ఇది మానవత్వానికి మచ్చ” అంటూ వారు ప్రకటనలు విడుదల చేశారు. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ పాకిస్తాన్ పర్యటనలో ఉన్న సమయంలో ఈ దాడి జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇస్లామాబాద్‌లో గత ఆరు నెలల వ్యవధిలో ఇదే రెండో ఆత్మాహుతి దాడి. గత నవంబర్‌లో ఇస్లామాబాద్ కోర్టు సముదాయంలో ఒక వ్యక్తి కారులో తనను తాను పేల్చుకోవడంతో 12 మందికి పైగా మృతి చెందారు. అంతకుముందు 2008 సెప్టెంబరులో మారియట్ హోటల్‌పై జరిగిన ఆత్మాహుతి దాడిలో 63 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇస్లామాబాద్‌లోని హెహజాద్ టౌన్ పరిధిలోని తర్లాయ్ ప్రాంతంలో ఉన్న ఖదీజా అల్ కుబ్రా ఇమాంబరాలో శుక్రవారం మధ్యాహ్నం పెద్ద సంఖ్యలో షియా భక్తులు ప్రార్థనల కోసం చేరుకున్నారు. అదే సమయంలో ఆత్మాహుతి దుండగుడు లోపలికి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించాడు. గేట్ వద్ద భద్రతా సిబ్బంది అడ్డుకోవడంతో, అతడు ముందుగా కాల్పులు జరిపి, ఆపై తనను తాను పేల్చుకున్నట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పేలుడు ధాటికి మసీదు ప్రధాన ద్వారం పూర్తిగా కూలిపోయింది. సమీప భవనాల కిటికీలు ధ్వంసమయ్యాయి. చుట్టుపక్కల ప్రాంతమంతా ఛిన్నాభిన్నమైన మృతదేహాలు, తెగిపడ్డ అవయవాలతో భీతావహంగా మారింది. ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ కూడా ఈ దాడి తమదేనని ప్రకటించుకోలేదు. ఘటన నేపథ్యంలో ఇస్లామాబాద్‌లోని అన్ని ప్రధాన ఆస్పత్రుల్లో మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించారు. పాకిస్తాన్ గత కొంతకాలంగా ఆత్మాహుతి దాడులతో అతలాకుతలమవుతోంది. బలూచిస్తాన్‌లో స్వతంత్ర డిమాండ్‌తో బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ పాక్ సైన్యంపై తరచూ దాడులకు పాల్పడుతోంది. ఇటీవల జరిగిన ప్రతీకార చర్యల్లో ఇరు వర్గాలకు భారీ ప్రాణనష్టం జరిగిన విషయం తెలిసిందే.

## స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటు

## అభినందనీయం - డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర



మాల్ టౌన్ వార్త మిర్రర్ ప్రతినిధి మాల్ టౌన్ లో స్వామి వివేకానంద విగ్రహం వద్ద తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర, గౌరవాధ్యక్షులు ముత్యాలు హరికిషన్ సగర, రాష్ట్ర సగర సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి బంగారి ఆంజ నేయులు సగర కలిసి వివేకానంద విగ్రహం ఏర్పాటు చేయడం పై నాతో పాటు నిర్వాహకులను అభినందిం చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి సందుపట్ల లక్ష్మణ్ సాగర్ పాల్గొన్నారు



## రాంరెడ్డిపల్లిలో నీటి సమస్యల పై సమీక్ష

కల్వకుర్తి ఫిబ్రవరి 6 వార్త మిర్రర్ ప్రతినిధి:– వచ్చే ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మండలంలో ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు మండల ఎంపీడీవో కృష్ణయ్య తెలిపారు. గురువారం రాంరెడ్డిపల్లి గ్రామంలో నీటి సమస్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.గ్రామంలో తాగునీటి సరఫరా, బోర్ల పరిస్థితి, మిషన్ భగీరథ నీటి పంపిణీ తదితర అంశాల పై అధికారులతో చర్చించారు. ఎండాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమస్యలు తలెత్తే అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఎంపీఈఓ లక్ష్మణ్ నాయక్, మిషన్ భగీరథ ఏఈ రోహిత్, మండల హౌసింగ్ ఏఈ కిరణ్, గ్రామ సర్పంచ్ ఓర్స్ అలివేల ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి కిరణ్, మాజీ ఎంపీటీసీ గోపాల్, ఉపసర్పంచ్ శ్రీశైలం, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



### మాఘ మాసం పంచమి సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు.

### అమ్మ వారికి ముడుపు సమర్పణ

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 6 జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 06.02.2026, మాఘ మాసం, శుక్ల పక్షం, శుక్రవారం పంచమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు లితదనంతరం శ్రీ సాయి జ్ఞానయజ్ఞం ట్రస్ట్, విజయవాడ వారు హనుమాన్ చాలీసా బుక్స్ ఉచితంగా పంపిణి చేసారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వడ్లగట్ట స్వాతి, భారతాల గీత, సంధ్య, సుజాత, భాగ్య లక్ష్మి, రుచిత, నీరజ, ఉషారాణి, రమ్య, సన్నిహిత, లక్ష్మి, గీతాంజిలి. అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## అధికార పార్టీ అండతోనే అభివృద్ధి సాధ్యం....

### జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 6జగిత్యాల జిల్లా రాయికల్ మండలశీ ఆలూరు, రాజ నగర్ గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి 10 లక్షల చొప్పున మంజూరు కాగా శుక్రవారం రోజున జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. గ్రామాల సమగ్ర అభివృద్దే తమ ప్రధాన లక్ష్యమని, విద్యారంగం, వైద్య రంగం మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు. అధికార పార్టీ అండతో అభివృద్ధి సాధ్యం అవుతుంది అన్నారు. గ్రామలలో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉండటంతో మహిళా సంఘాల శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టాలని మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు ప్రభుత్వానికి ఎంతో కాలంగా విజ్ఞప్తి చేస్తున్న నేపథ్యంలో ప్రజా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మహిళలకు గౌరవం, భద్రత, ఆత్మవిశ్వాసం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నల్లాల స్వామి, భారతపు రాజేష్, ఉప సర్పంచ్ లు సల్ల మహేష్, శ్రీనివాస్, మండల నాయకులు రవీందర్ రెడ్డి, కోల శ్రీనివాస్, మోర హనుమండ్లు, గన్నె రాజిరెడ్డి భాస్కర్ రావు, సురేందర్ రెడ్డి, మెక్కొండ రామ్ రెడ్డి ఆయా గ్రామ, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ కండీషనర్ గుర్తుకు ఓటు వేసి ఆదరించండి

### అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా

### 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి శేరిగూడెం ప్రతాప్





శంకర్‌పల్లి: ఫిబ్రవరి 06: వార్త మిర్రర్: మున్సిపల్ ఎన్నికల్లో ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే శంకర్‌పల్లి పట్టణం 1వ వార్డు స్వతంత్ర అభ్యర్థి శేరిగూడెం ప్రతాప్ అన్నారు. శుక్రవారం వార్డులో పలు కాలనీలో తిరుగుతూ ప్రచారం చేశారు. 11వ తేదీ జరిగే ఎన్నికల్లో ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ కరపత్రాలను పంచి ప్రచారం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కాలనీలో రోడ్లు, మురికి కాలువలు నిర్మాణంతో పాటు తాగునీటి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాటపై నిలబడే బాధ్యత పనికి నిబద్ధత అంకితభావంతో వార్డు సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికలలో 1వ వార్డు అభివృద్ధికి నాందిగా నిలబడతానని, వార్డు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా నెరవేరుస్తానని చెప్పారు. ఎయిర్ కండిషనర్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీ ఓటుతో గెలిపించాల్సిందిగా వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాలనీ వాసులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజలను సంక్షేమ కొరకు కట్టుబడి ఉంటానని చెప్పారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయాలని మంచి ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చానని, నాయకుడిగా కాకుండా సేవిడిగా పని చేస్తానని పేర్కొన్నారు. ప్రచారంలో వెళ్లిన మాకు వార్డు ప్రజల నుండి అపూర్వ స్పందన లభించిందని వెల్లడించారు. తన తండ్రి సింగాపురం మాజీ సర్పంచ్ శేరిగూడెం లచ్చయ్య అని గుర్తు గుర్తుచేసి, తండ్రి ఆశీస్సులతో రాజకీయాలలోకి వచ్చానని తెలియజేశారు. పార్టీ రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యలే తన అజెండా అని ఆయన స్పష్టం చేస్తూ.. ముఖ్యంగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. తాను కౌన్సిలర్ గా ఎన్నికైతే యువతకు ఉన్నత విద్య కోసం అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకుంటానన్నారు. స్కాలర్షిప్ లు, ఫీజు రీఎంబర్స్ వంటి ప్రభుత్వ పథకాలు, అర్హులైన ప్రతి విద్యార్థికి చేరాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా గవర్నమెంట్ ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న యువత కోసం ప్రత్యేక కోచింగ్ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఉచిత లేదా తక్కువ ఖర్చుతో కోచింగ్ లైబ్రరీ సదుపాయాలు అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పెంచడమే తన లక్ష్యమన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో తీర్చిదిద్దరం తన ప్రధాన బాధ్యత అని ప్రతాప్ స్పష్టం చేశారు. డ్రగ్స్, మద్యం వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా యువతలో క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం పెంపొందిస్తానన్నారు. యువతను సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దేందుకు అన్ని వర్గాల సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు.

## డిజిటల్ విద్య అందరికీ అవసరమే: ఓయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ మొలుగారం కుమార్

### ఓయూ ఆర్ట్స్ కళాశాలలో ప్రారంభమైన జాతీయ లైబ్రరీ సైన్సు కార్యశాల





సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 6 .... నేటి సమాజంలో ఆన్ లైన్– డిజిటల్ విద్య అందరికీ అవసరమేనని ఉస్మానియా యూనివర్సిటీవైస్ చాన్సులర్ ప్రొఫెసర్ మొలు గారం కుమార్ పేర్కొన్నారు. ఓయూ ఆర్ట్స్ కళాశాలలో లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో " కోహ"( ఓపెన్ సోర్స్ ఇంటిగ్రేటెడ్ లైబ్రరీ మేనేజ్మెంట్ సిస్టం) పేరుతో రెండు రోజుల కార్యశాలను నిర్వహిస్తున్నారు. శుక్రవారం జరిగిన ప్రారంభ కార్యక్రమానికి డాక్టర్ విజయ్ కుమార్ మిడతనపల్లి సభాధ్యక్షత వహించారు. ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం. కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ డిజిటల్ ఉపకరణాలు, మొబైల్ ఫోన్ల ను ఓపికతో ఉపయోగించుకోవాలని అప్పుడే తమకు అవసరమైన సమాచారాన్ని, విజ్ఞానాన్ని పొందవచ్చు అని ఆయన చెప్పారు . సరైన, విలువైన సమాచారం పొందడం అనేది ఎంతో ముఖ్యమ న్నారు. యూనివర్సిటీలో నాణ్యమైన బోధనను పెంపొందించుకోవడంతో పాటు క్వాలిటీ పరిశోధన పత్రాలను ప్రపంచస్థాయి జర్నల్స్ లలో ప్రచురించుకోవాలని వీసీ విద్యార్థులను, అధ్యాపకులను కోరారు. రీసెర్చ్ ఆర్టికల్స్ కు వచ్చే సైటేషన్స్ యూనివర్సిటీ కి , సదరు వ్యక్తులకు ఎంతో పేరు సంపాదించి పెడతాయని వివరిస్తూ హెచ్ ఇండెక్స్, జి ఇండెక్స్, ఐ ఇండెక్స్, క్యూ ఇండెక్స్, ఈ ఇండెక్స్, ఎం ఇండెక్స్ మొదలైనవి పరిశోధన పత్రాల క్వాలిటీని తెలియజేస్తాయి అన్నారు. తమ పరిశోధనల ద్వారా పేటెంట్స్ ను కూడా సాధించుకోవాలని విద్యార్థులకు, అధ్యాపకులకు విసి సూచించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, వర్క్ షాప్ డైరెక్టర్ ప్రొఫెసర్ సి. కాసిం మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా విద్యా విధానంలో వస్తున్న మార్పుల కు తగిన విధంగా సిద్ధం కావాలని విద్యార్థులకు, అధ్యాపకుల కు సూచించారు. అరచేతిలో ఉన్న మొబైల్ ద్వారా అనేక అంశాలను పొందవచ్చునని చెప్పారు. కళాశాలలో తరగతులు రెగ్యులర్ గా నిర్వహించడంతోపాటు సదస్సులను, వివిధ కార్యక్రమాల ను నిర్వహిస్తూ విద్యార్థులను, అధ్యాపకులను ప్రోత్సహిస్తున్నామని ప్రిన్సిపాల్ వివరించారు. డాక్టర్ లక్ పతి ముగింపు ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ లైబ్రరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్. లక్ష్మణరావు, కార్యశాల కన్వీనర్ డాక్టర్ జె.వివేకవర్ధన్, రిసోర్స్ పర్సన్ డాక్టర్ శేషయ్య, లైబ్రరీ సైన్స్ వర్క్ షాప్ ఆర్గనైజింగ్ సెక్రటరీస్ డాక్టర్ విజయ్ కుమార్ మిడతనపల్లి, డాక్టర్ లక్ పతి, అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ రమణ కాలనీ లో అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పోరేటర్ సుజాత నాయక్

### మధుయాస్కి సహకారంతో డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి



ఎల్బీనగర్ 6 ఫిబ్రవరి హస్తినాపురం డివిజన్ పరిధిలోనిశ్రీ రమణ కాలనీలో 2.5 కోట్లతో సిసి రోడ్డు నిర్మాణ పనులు పూర్తయినట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ తెలిపారు. శుక్రవారం శ్రీ రమణ కాలనీలో జిహెచ్ఎంసి నిధులు 2.50 కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో సమస్యల పరిష్కారానికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టినట్లు తెలిపారు ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మధు యాష్కి గౌడ్ సహకారంతో కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులను ముమ్మరంగా సాగిస్తున్నట్లు తెలిపారు. ఏ కాలనీలో సమస్య ఉందని తన దృష్టికి తెచ్చిన వెంటనే అట్టి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాలనీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ మీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సూదిని వెంకటేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాంతారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మమత, మల్లేష్ గౌడ్, రేణుక, సతీష్ గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## 13వ వార్డు అభివృద్ధి బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్ తోనే సాధ్యం

### బి కాంగ్రెస్ పార్టీ 13వ వార్డు ఇన్చార్జులు

### వర్కాల కుమార్ గౌడ్, చెవగోని వెంకటేష్ గౌడ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 0613వ వార్డు అభివృద్ధి బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్ తోనే సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ 13వ వార్డు ఇన్చార్జులు వర్కాల కుమార్ గౌడ్, చెవగోని వెంకటేష్ గౌడ్, ఓటర్లను కోరారు. శుక్రవారం 13వ వార్డులో గడప గడప తిరుగుతూ చేతి గుర్తుపై ఓటు వేసి బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించడంతో వార్డు సమగ్రాభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలకు సహకారం అందుతుందన్నారు. పేద కుటుంబాలకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఇప్పటికే 13వ వార్డులో సొంతింటి కల సహకారం అందుతుందని గుర్తు చేశారు. అభివృద్ధి కొనసాగాలంటే 13వ వార్డులో వార్డు ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టాలన్నారు. అభివృద్దే ధ్యేయంగా ప్రజా సేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్ ని ఆశీర్వదించాలని ఓటర్లకు తెలియజేశారు.కౌన్సిలర్ గా వారిని గెలిపిస్తే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి వార్డును ఆదర్శంగా దిద్దుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ వార్డులో ప్రచారం నిర్వహించిన వారు ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పునూరి బాబు, మార్గం నరసింహ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## రాంగ్‌రూట్ డ్రైవింగ్ పై క్రిమినల్ కేసులు....





మాదాపూర్ వార్త మిర్రర్ : సైబరాబాద్ కమిషనర్ డాక్టర్ రమేష్, డీసీపీ శేషాద్రిని రెడ్డి ఆదేశాల మేరకు మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాంగ్‌రూట్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. వంద ఫీట్ రోడ్, సైబర్ టవర్స్, సీఓడీ, దుర్గం చెరువు, మైండ్ స్పేస్ ప్రాంతాల్లో శ్రీకాంత్ ఆర్ఐ, రాములు ఎస్ఐ, రాంబాబు ఎస్ఐ, టీవీ రావు ఎస్ఐ, రాఘవేందర్ ఆర్ఎస్ఐతో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొని తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తున్న ఇరవై నాలుగు ద్విచక్ర వాహనాల డ్రైవర్లను గుర్తించి, వారిలో ఐదుగురిపై మాదాపూర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఇప్పటివరకు చలాన్లకే పరిమితమైన చర్యలను డ్రైవర్లు తేలికగా తీసుకుంటున్నారని, ఇకపై రాంగ్‌రూట్ డ్రైవింగ్‌కు పాల్పడితే తప్పనిసరిగా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కమిషనర్ ఆదేశించినట్లు మాదాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఏ. శ్రీధర్ కుమార్ తెలిపారు.



## విద్యార్థులకు బంగారుతల్లి ప్రేరణ కార్యక్రమం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 6 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అల్లిపూర్ లో 300 మంది విద్యార్థులకు బంగారు తల్లి ఫౌండేషన్ తరపున విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటివేటర్ కొలగాని నరేష్ విద్యార్థులకు భవిష్యత్ అవసరాల దృశ్య విద్యార్థి దశలో అనుసరించవలసిన వ్యూహాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు ఆత్మవిశ్వాసం కెరియర్ మార్గదర్శకత్వం మానవ విలువలు జ్ఞాపకశక్తి పెంపు పై సూచనలు సలహాలు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు రాజేందర్, వసంతరావు, లక్ష్మి, రాజశేఖర్, రతిలాల్, శంకరయ్య, జీవన్ రెడ్డి, రాజన్న, రజిత, మహేష్ మల్లారెడ్డి లు పాల్గొన్నారు.



## అధికార పార్టీ అండ తోనే అభివృద్ధి సాధ్యం... అభివృద్ధి చేస్తా ఆదరించండి.!

**చండూర్ మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కల్లెట్ల చంద్రకళ-మారయ్య సాగర**

చండూర్ వార్త మిర్రర్ ప్రతినిధి

చండూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు కల్లెట్ల చంద్రకళ- మారయ్య సగర, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికార పార్టీ అండతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, మన వార్డు అభివృద్ధికి అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు, 1వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, ముఖ్యంగా త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అవకాశం కల్పించారని తెలిపారు

## రాచకొండ చూపు రాజగోపాల్ రెడ్డి వైపు

**ఫిలిం సిటీ, స్పోర్ట్స్ సిటీగా అభివృద్ధి చేస్తామని మాట ఇచ్చి మర్చిపోయిన మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి**

**పోలీస్ కమిషనరేట్ కు ఉన్న రాచకొండ పేరు ను తొలగించడం ఈ ప్రాంత ప్రజలను ఆశ్చర్యానికి గురి చేసింది**

**రాచకొండ, నాగారం ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ ఈ ప్రాంత ప్రజలను ప్రభుత్వం విస్మరిస్తోంది**

**రాచప్ప సమితి అధ్యక్షుడు బత్తుల కృష్ణకుమార్ యాదవ్**



వార్త మిర్రర్, నారాయపురం: రాచకొండ చూపు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వైపు మారిందని రాచకొండ రాచప్ప సమితి (రాచప్ప) అధ్యక్షుడు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పుడు మొదటిసారిగా అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సందర్శించి రాచకొండలో ఫిలిం సిటీ, స్పోర్ట్స్ సిటీ గా అభివృద్ధి చేస్తామని చెప్పి మర్చిపోయారని గుర్తు చేశారు. అదే విధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు రాచకొండను ఫిలిం సిటీగా చేస్తానని హామీ ఇచ్చారు. తర్వాత రెండవసారి అబ్దుల్లాపూర్మెట్ లస్కర్ కూడా లో జరిగిన బహిరంగ సభలో కూడా అదే విధంగా హామీ ఇచ్చి మర్చిపోయారని అన్నారు. ఇటీవల రాచకొండను అభివృద్ధి చేస్తాడని ఇక్కడి ప్రజలు ఎదురుచూస్తున్న సమయంలో రాచకొండ పేరు మీద ఉన్న పోలీస్ కమిషనరేట్ పేరు కూడా తొలగించడంతో అందరూ నిరాశకు గురయ్యారని అన్నారు. రాచకొండ ఎత్తిపోతల పథకం, నాగారం రిజర్వాయర్ ఏర్పాటులో ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఈ క్రమంలో రాచకొండ ప్రాంతంలో బలమైన నాయకుడు ఆర్థికంగా ఉన్న తమ నాయకుని వైపు చూపు మరల్చారు. గతంలో ఒంటిచేత్తో ప్రభుత్వాన్ని కూల్చిన ధైర్యం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రభావితం చేయగలరని స్థానికులు అనుకుంటున్నారని అన్నారు. దేశంలో రాజకీయంగా నాయకులలో ధనవంతులలో రాజగోపాల్ రెడ్డి ఒకరు అతన్ని రాచకొండ వైపు చూపు మరల్చితే ఆపేది ఎవరని విశదీకరించారు. తానే ఒక ప్రభుత్వమై మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ పేదలను ఆదుకుంటున్నాడని రాచకొండ అభివృద్ధి ఆయనకు పెద్ద లెక్క కాదని ఇప్పటికైనా రాచకొండ అభివృద్ధిపై రాజగోపాల్ రెడ్డి దృష్టి సారించాలని ఆయన కోరారు.

## ఉదయాన్నే వేడినీటిలో దీన్ని కలిపి తాగితే శరీరంలో అద్భుత మార్పులు.. లైట్ తీసుకుంటే..

నెయ్యి, వేడి నీరు, పసుపు, నల్ల మిరియాలు కలిపిన ఈ డ్రింక్ ఖాళీ కడుపుతో తీసుకుంటే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచ డంతో పాటు మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పసుపులోని కర్కుమిన్, మిరియాల పైపెరిన్ రోగనిరోధక శక్తిని పెంచి, కీళ్ల నొప్పులను నివారిస్తుంది. ఉదయాన్నే వేడినీటిలో దీన్ని కలిపి తాగితే శరీరంలో అద్భుత మార్పులు.. లైట్ తీసుకుంటే.. సాధారణంగా నెయ్యి, వేడి నీటిని కలిపి ఖాళీ కడుపుతో తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని అంటారు. అయితే ఈ మిశ్రమానికి చిటికెడు పసుపు, నల్ల మిరియాల పొడిని కలిపి తీసుకుంటే శరీరంలో ఊహించని మార్పులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ అద్భుతమైన పానీయం రోగనిరోధక వ్యవస్థ, జీర్ణవ్యవస్థకు ఎలా మద్దతు ఇస్తుందో డైటీషియన్ డాక్టర్ అర్చన బాత్రా వివరిస్తున్నారు. మలబద్ధకం నుండి రోగనిరోధక శక్తి వరకుజీర్ణవ్యవస్థకు ..నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. గోరువెచ్చని నీటితో నెయ్యి కలిసిన ప్పుడు, ఇది జీర్ణవ్యవస్థకు కందెనలా పనిచేస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గించడంలో, ప్రేగుల ద్వారా ఆహార కదలికను మెరుగుపరచడంలో అద్భుతంగా సహాయపడుతుంది. అంతేకాకుండా శరీరం డిటాక్సిఫికేషన్ ప్రక్రియకు మద్దతు ఇస్తుంది. కొవ్వులో కరిగే విషాన్ని శరీరం నుండి బయటకు తీసుకెళ్లడంలో సహాయపడుతుంది. ఇమ్యూనిటీపసుపులో లభించే కర్కుమిన్ అనే సమ్మేళనం శక్తివంతమైన శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. కర్కుమిన్ శరీరం ద్వారా సులభంగా గ్రహించబడదు. అందుకే నల్ల మిరియాలలో ఉండే పైపెరిన్ అనే క్రియాశీల సమ్మేళనం, కర్కుమిన్ శోషణను అసాధారణంగా పెంచడంలో సహాయపడుతుంది. నెయ్యి వంటి ఆరోగ్యకరమైన కొవ్వులతో కలిపి తీసుకుంటే ఇది శరీరంలో మంటతో పాటు కీళ్ల నొప్పులను నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తరచుగా జలుబు లేదా గొంతు నొప్పితో బాధపడేవారు ఈ పానీయాన్ని తీసుకోవడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది.ఎవరు తాగొద్దు ఈ డ్రింక్ సాధారణంగా ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ కొందరికి ఇది మంచిది కాకపోవచ్చు. పిత్తాశయ సమస్యలు, అధిక ఆమ్లత్వం, అధిక జిడ్డుగల చర్మం ఉన్నవారు ఈ పానీయాన్ని తీసుకునే ముందు తప్పనిసరిగా నిపుణుల సలహా తీసుకోవాలి. జీవక్రియలు నెమ్మదిగా ఉన్నవారు, నెయ్యిని ఎక్కువగా తీసుకుంటే జీర్ణ





సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొత్త అలవాటును ప్రారంభించే ముందు ఎల్లప్పుడూ వైద్య నిపుణులు లేదా డైటీషియన్ సలహా తీసుకోవడం మంచిది.ఉదయాన్నే వేడినీటిలో దీన్ని కలిపి తాగితే శరీరంలో అద్భుత మార్పులు.. లైట్ తీసుకుంటే.. నెయ్యి, వేడి నీరు, పసుపు, నల్ల మిరియాలు కలిపిన ఈ డ్రింక్ ఖాళీ కడుపుతో తీసుకుంటే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరచడం తో పాటు మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పసుపులోని కర్కుమిన్, మిరియాల పైపెరిన్ రోగనిరోధక శక్తిని పెంచి, కీళ్ల నొప్పులను నివారిస్తుంది. సాధారణంగా నెయ్యి, వేడి నీటిని కలిపి ఖాళీ కడుపుతో తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని అంటారు. అయితే ఈ మిశ్రమానికి చిటికెడు పసుపు, నల్ల మిరియాల పొడిని కలిపి తీసుకుంటే శరీరంలో ఊహించని మార్పులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు.

ఈ అద్భుతమైన పానీయం రోగనిరోధక వ్యవస్థ, జీర్ణవ్యవస్థకు ఎలా మద్దతు ఇస్తుందో డైటీషియన్ డాక్టర్ అర్చన బాత్రా వివరిస్తున్నారు. మలబద్ధకం నుండి రోగనిరోధక శక్తి వరకుజీర్ణవ్యవస్థకు.

.నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. గోరువెచ్చని నీటితో నెయ్యి కలిసినప్పుడు, ఇది జీర్ణవ్యవస్థకు కందెనలా పనిచేస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గించడంలో, ప్రేగుల ద్వారా ఆహార కదలికను మెరుగుపరచడంలో అద్భుతంగా సహాయపడుతుంది. అంతేకాకుండా శరీరం డిటాక్సిఫికేషన్ ప్రక్రియకు మద్దతు ఇస్తుంది. కొవ్వులో కరిగే విషాన్ని శరీరం నుండి బయటకు తీసుకెళ్లడంలో సహాయపడుతుంది. ఇమ్యూనిటీ పసుపులో లభించే కర్కుమిన్ అనే సమ్మేళనం శక్తివంతమైన శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. కర్కుమిన్ శరీరం ద్వారా సులభంగా గ్రహించబడదు. అందుకే నల్ల మిరియాలలో ఉండే పైపెరిన్ అనే క్రియాశీల సమ్మేళనం, కర్కుమిన్ శోషణను అసాధారణంగా పెంచడంలో సహాయ పడుతుంది.

నెయ్యి వంటి ఆరోగ్యకరమైన కొవ్వులతో కలిపి తీసుకుంటే ఇది శరీరంలో మంటతో పాటు కీళ్ల నొప్పులను నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తరచుగా జలుబు లేదా గొంతు నొప్పితో బాధపడేవారు ఈ పానీయాన్ని తీసుకోవడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది.ఎవరు తాగొద్దుఈ డ్రింక్ సాధారణంగా ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ కొందరికి ఇది మంచిది కాకపోవచ్చు. పిత్తాశయ సమస్యలు,

అధిక ఆమ్లత్వం, అధిక జిడ్డుగల చర్మం ఉన్నవారు ఈ పానీయాన్ని తీసుకునే ముందు తప్పనిసరిగా నిపుణుల సలహా తీసుకోవాలి.

## మరో కొత్త వైరస్ టెన్షన్.. కోవిడ్ కంటే డేంజర్.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి..



ప్రపంచం కోవిడ్ నుండి కోలుకుంటుండగా, ల బర్డ్ ఫ్లూ కొత్త ప్రమాదంగా మారింది. ఇది జంతువుల నుండి మనుషులకు వ్యాపిస్తే, కోవిడ్ కంటే తీవ్రమైన మహమ్మారి కావచ్చు. ప్రస్తుతానికి మనుషులకు చాలా అరుదుగా సోకుతున్నప్పటికీ, భవిష్యత్ పరిణామాలపై నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి..మరో కొత్త వైరస్ టెన్షన్.. కోవిడ్ కంటే డేంజర్.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి..ప్రపంచం కోవిడ్ భయం నుండి ఇప్పుడిప్పుడే తేరుకుంటుంది. కానీ, మరో కొత్త ప్రమాదం హెచ్చరిస్తోంది. అదే, బర్డ్ ఫ్లూ వైరస్. పక్షులు, కోళ్లను ఇప్పటికే నాశనం చేసిన ఈ వైరస్, ఇటీవల జంతువులకు కూడా సోకుతోంది. ఈ వైరస్ మ్యుటేషన్ చెంది మనుషులకు వ్యాపిస్తే, అది కోవిడ్-19 కంటే కూడా తీవ్రమైన విపత్తును సృష్టించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఫ్రాన్స్‌కు చెందిన ఇన్‌స్టిట్యూట్ పాశ్చర్ నిపుణురాలు డాక్టర్ మేరీ అన్నే రామీక్స్ వెల్టి ప్రకారం.. ఈ వైరస్ మనుషులకు సోకడానికి వీలుగా రూపాంతరం చెందితే, పరిస్థితి దారుణంగా ఉంటుంది. ఈ వైరస్ మనిషి నుంచి మనిషికి వ్యాప్తి చెందగలిగితే.. అది కోవిడ్-19 కంటే పెద్ద మహమ్మారిని తీసుకురావచ్చు. కోవిడ్-19 వచ్చిన కొత్తలో మనకు దానిని ఎదుర్కొనే శక్తి లేనట్లే, ఈ %ఎ%5 వైరస్‌ను ఎదుర్కొనే శక్తి కూడా ప్రస్తుతం ప్రజలకు లేదు. ఫ్లూ వైరస్‌లు పిల్లలతో సహా ఆరోగ్యంగా ఉన్నవారిని కూడా చంపగలవు. అందుకే దీనిపై జాగ్రత్త అవసరం. ప్రస్తుతానికి భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు భరోసా ఇస్తున్నారు. వరల్డ్ ఆర్గనైజేషన్ ఫర్ యానిమల్ హెల్త్‌కు చెందిన డాక్టర్ గ్రెగోరియో టోర్రెస్ ప్రకారం.. మనుషులకు ఈ వైరస్ సోకడం ఇప్పటికీ చాలా అరుదు. అందుకే మన రోజువారీ జీవితాన్ని మార్చుకోవాల్సిన అవసరం లేదు. ఒకవేళ మ్యుటేషన్ జరిగినా గతంలో కోవిడ్-19 ముందు ఉన్న దానికంటే ఇప్పుడు ప్రపంచం మెరుగ్గా సిద్ధంగా ఉంది. నిఘా వ్యవస్థలు, వ్యాక్సిన్‌లను తయారు చేసే సామర్థ్యం ఇప్పుడు పెరిగింది. మీరు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వైరస్ అనేది బర్డ్ ఫ్లూలో అత్యంత ప్రమాదకరమైన రకం. జాగ్రత్తగా ఉండటానికి కొన్ని చిట్కాలు పాటించాలి.సోకినట్లు అనుమానం ఉన్న పక్షులకు లేదా జంతువులకు దూరంగా ఉండండి.కోడి మాంసం, గుడ్లను తినే ముందు బాగా ఉడికించాలి. పక్షులు లేదా జంతువులతో పని చేసే వారు వ్యక్తిగత పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలి.మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో పక్షులు అసాధారణంగా చనిపోతే, వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వండి.మరో కొత్త వైరస్ టెన్షన్.. కోవిడ్ కంటే డేంజర్.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి..ప్రపంచం కోవిడ్ నుండి కోలుకుంటుండగా, %ఎ%5 బర్డ్ ఫ్లూ కొత్త ప్రమాదంగా మారింది. ఇది జంతువుల నుండి మనుషులకు వ్యాపిస్తే, కోవిడ్ కంటే తీవ్రమైన మహమ్మారి కావచ్చు. ప్రస్తుతానికి మనుషులకు చాలా అరుదుగా సోకుతున్నప్పటికీ, భవిష్యత్ పరిణామాలపై నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి..ప్రపంచం కోవిడ్ భయం నుండి ఇప్పుడిప్పుడే తేరుకుంటుంది. కానీ, మరో కొత్త ప్రమాదం హెచ్చరిస్తోంది. అదే, %ఎ%5 బర్డ్ ఫ్లూ వైరస్. పక్షులు, కోళ్లను ఇప్పటికే నాశనం చేసిన ఈ వైరస్, ఇటీవల జంతువులకు కూడా సోకుతోంది. ఈ వైరస్ మ్యుటేషన్ చెంది మనుషులకు వ్యాపిస్తే, అది కోవిడ్-19 కంటే కూడా తీవ్రమైన విపత్తును సృష్టించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఫ్రాన్స్‌కు చెందిన ఇన్‌స్టిట్యూట్ పాశ్చర్ నిపుణురాలు డాక్టర్ మేరీ అన్నే రామీక్స్ వెల్టి ప్రకారం.. ఈ వైరస్ మనుషులకు సోకడానికి వీలుగా రూపాంతరం చెందితే, పరిస్థితి దారుణంగా ఉంటుంది. ఈ వైరస్ మనిషి నుంచి మనిషికి వ్యాప్తి చెందగలిగితే.. అది కోవిడ్-19 కంటే పెద్ద మహమ్మారిని తీసుకురావచ్చు. కోవిడ్-19 వచ్చిన కొత్తలో మనకు దానిని ఎదుర్కొనే శక్తి లేనట్లే, ఈ %ఎ%5 వైరస్‌ను ఎదుర్కొనే శక్తి కూడా ప్రస్తుతం ప్రజలకు లేదు. ఫ్లూ వైరస్‌లు పిల్లలతో సహా ఆరోగ్యంగా ఉన్నవారిని కూడా చంపగలవు. అందుకే దీనిపై జాగ్రత్త అవసరం.ప్రస్తుతానికి భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు భరోసా ఇస్తున్నారు. వరల్డ్ ఆర్గనైజేషన్ ఫర్ యానిమల్ హెల్త్‌కు చెందిన డాక్టర్ గ్రెగోరియో టోర్రెస్ ప్రకారం.. మనుషులకు ఈ వైరస్ సోకడం ఇప్పటికీ చాలా అరుదు. అందుకే మన రోజువారీ జీవితాన్ని మార్చుకోవాల్సిన అవసరం లేదు. ఒకవేళ మ్యుటేషన్ జరిగినా గతంలో కోవిడ్-19 ముందు ఉన్న దానికంటే ఇప్పుడు ప్రపంచం మెరుగ్గా సిద్ధంగా ఉంది. నిఘా వ్యవస్థలు, వ్యాక్సిన్ లను తయారు చేసే సామర్థ్యం ఇప్పుడు పెరిగింది.మీరు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వైరస్ అనేది బర్డ్ ఫ్లూలో అత్యంత ప్రమాదకరమైన రకం. జాగ్రత్తగా ఉండటానికి కొన్ని చిట్కాలు పాటించాలి.సోకినట్లు అనుమానం ఉన్న పక్షులకు లేదా జంతువులకు దూరంగా ఉండండి.కోడి మాం సం, గుడ్లను తినే ముందు బాగా ఉడికించాలి. పక్షులు లేదా జంతు వులతో పని చేసే వారు వ్యక్తిగత పరిశుభ్రతను ఖచ్చి తంగా పాటించాలి.

## ఈ బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి లివర్ వ్యాధుల ప్రమాదం.. అసలు విషయం తెలిస్తే షాకే..

కొత్త అధ్యయనం ప్రకారం..మన బ్లడ్ గ్రూప్ కాలేయ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి ఆటో ఇమ్యూన్ కాలేయ వ్యాధులైన ప్రైమరీ బిలియరీ కోలాంగైటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువ. %దీ% బ్లడ్ గ్రూప్ వారికి ఈ ప్రమాదం తక్కువ. సరైన జీవనశైలి మార్పులు, ముందస్తు నిర్ధారణ కాలేయ ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఈ లక్షణాలు ఉంటే వెంటనే అలర్ట్ అవ్వండి..సాధారణంగా మనం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే మన బ్లడ్ గ్రూప్ ఏంటనేది తెలుసుకోవాలనుకుంటాం. కానీ ప్రముఖ జర్నల్ ఫ్రాంటియర్స్‌లో ప్రచురించిన ఒక కొత్త అధ్యయనం ప్రకారం.. మన బ్లడ్ గ్రూప్ మన ఆరోగ్యం గురించి చాలా విషయాలను చెప్పగలదు. ముఖ్యంగా కొన్ని రక్త వర్గాలు ఉన్నవారికి ఆటో ఇమ్యూన్ కాలేయ వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ఈ అధ్యయనం వెల్లడించింది బ్లడ్ గ్రూప్‌కు ఎక్కువ ప్రమాదంఈ అధ్యయనం ప్రకారం..%సూ% బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి ఆటో ఇమ్యూన్ కాలేయ వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఆటో ఇమ్యూన్ వ్యాధులు వచ్చినప్పుడు, మన



రోగనిరోధక వ్యవస్థ పొరపాటున మన కాలేయంపై దాడి చేసి, దాన్ని దెబ్బతీస్తుంది. పరిశోధకులు సుమారు 1,200 మందిని పరీక్షించగా.. వీరిలో 114 మందికి ఆటో ఇమ్యూన్ కాలేయ వ్యాధి ఉంది. కాలేయ సమస్యలు ఉన్నవారిలో రక్త వర్గం ఎక్కువగా ఉండగా ఆ తర్వాత మరియు గ్రూపులు ఉన్నాయి. బ్లడ్ గ్రూప్‌కు తక్కువ రిస్క్దీనికి విరుద్ధంగా బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి కాలేయ వ్యాధుల ప్రమాదం చాలా తక్కువగా ఉంది. వారు ప్రైమరీ బిలియరీ కోలాంగైటిస్ అనే దీర్ఘకాలిక కాలేయ వ్యాధి బారిన పడే అవకాశం తక్కువగా ఉందని పరిశోధకులు తెలిపారు. ఈ వ్యాధిలో పిత్త వాహికలు దెబ్బతింటాయి. పిత్తం కాలేయంలో పేరుకు పోతుంది. ఇది చివరికి సిరోసిస్,